నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 26 జూలై 2024 | పేజీలు 11





పనులు చేయకున్నా చేసినట్లు, పాత వాటికి కలరింగ్

విచారణ జరిపించాలని 22న కలెక్టర్‌కు కార్మిక సంఘం విన్నపం

నాడు-నేడులో

# కూ 'డేరు' గా పక్కా మోసాలు

n కూడేరు, మేజర్ న్యూస్ -

బడి, గుడితో సమానం అంటారు. అలాంటి గుడి లాంటి బడిలో కొందరు కాసులకు కక్కుర్తి పడ్డారు. గత ప్రభుత్వ ఉద్దేశం ప్రభుత్వ బడులను ఉద్ధరించాలనే తలంపు గొప్పదైనప్పటికీ కొందరి స్వార్థం కారణంగా మొత్తం గోల్మాల్.. గోల్మాల్ .. అనేలా నాడు నేడులో కూ"డేరు"గా పక్కా మోసాలు జరిగాయని తెలుస్తోంది. ఈ అవినీతిలో కీలకంగా మండల విద్యాధికారి, స్కూల్ చైర్మన్ మాటున ఓ పాత్రికేయుడు జరుపుకున్న లోపాయి కారి ఒప్పందం వెరసి నాడు-నేడులో పనులు చేయకున్నా చేసినట్లు, పాత వాటికే కలరింగ్ అద్ది నిధులు కాజేసిన విషయంపై "మేజర్ న్యూస్" గతంలో కూడా కొన్ని కథనాలు వెలువరించింది. "మేజర్ న్యూస్" కథనాలకు బలం చేకూర్చేలా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా ఫిర్యాదుల వేదికలో జిల్లా కలెక్టర్ కు విన్నవించడం జరిగింది.

## ఆ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలపై విజిలెన్స్ నిఘా పెడితే!

కూడేరు మండలం.కూడేరు ప్రాథమిక ఆదర్శ పాఠశాల (ఎస్టీ కాలనీ), కొర్రకోడు గ్రామ ప్రాథమిక పాఠశాల, కమ్మూరు ప్రాథమిక పాఠశాలలో తారాస్థాయిలో నాడు నేడు పనులలో అవినీతి జరిగిందని తెలిసింది. ఓ పాత్రికేయుడు నెలల తరబడి మాజీ స్కూల్ చైర్మన్, అదే కమ్యూనిటీ కి చెందిన మండల అధికారితో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా అవినీతికి బీజం పడింది అని తెలిసింది. అప్పటి ప్రభుత్వం ఒక్కొక్క పాఠశాలకు మొదటి విడత నాడు నేడు కింద రూ.15-18లక్షల వరకు నిధులు విడుదల చేసింది. నాణ్యతతో కూడిన విద్యార్థులకు అవసరానికి అనుగుణంగా వివిధ రకాల పనులకు ఆ నిధులు కేటాయించాల్సి ఉండగా,పై తెలిపే ఈ మూడు పాఠశాలలో పక్కా నాసిరకంగా, పాతవాటికి రంగులద్ది కొత్తగా చూపడం చూపడం, పనులు జరిగిన కొద్ది నెలలకే నాశిరకం పనులతో పాడై బయటపడడం మనం ఆ ప్రాథమిక పాఠశాలను పరిశీలిస్తే గమనించవచ్చు. ఇక్కడ మరో కొసమెరుపు ఏమిటంటే పాఠశాల స్కూల్ చైర్మన్ గా ఉన్న ఆ పాత్రికేయుడు తన పిల్లలను కొన్ని సంవత్సరాలు మాత్రమే చదివించి ఎక్కువ సంవత్సరాలు పాఠశాల చైర్మన్ గా పనిచేయడం గమనార్హం. ఇక్కడ మరో విషయం ఏమిటంటే ఆ ప్రాథమిక పాఠశాలకు మొదటి విడత నాడు నేడుకు ఎంత నిధులు ఖర్చు పెట్టారు ఎంత నిధులు మిగిలాయి అన్నది ఆ పాఠశాల హెచ్‌ఎంకు ఆ పాత్రికేయునికి మాత్రమే తెలుసు అని సమాచారం. ఇదే విషయం పలువురు

03



అనంతపురం జిల్లాను

# కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :



అనంతపురం జిల్లాను కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో గురువారం జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడు తూ..జిల్లాలో కుష్ఠ వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కుష్ఠ వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని వైద్య అధికారులను సిబ్బందిని ఆదేశించారు. కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం చేపట్టాలన్నారు. జిల్లాలో దాగి ఉన్న కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో జులై 18 నుండి ఆగస్టు రెండు వరకు 15 రోజులు పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారు లు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలు కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య

మిగతా 3లో

మా వాటా సాగునీరు ఇచ్చి



# రైతులను ఆదుకోండి

### రైతుల కోసం అసెంబ్లీలో అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: అసెంబ్లీలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తన మొదటి ప్రసంగం సాగునీరు పై ప్రసంగించారు. సాగునీరు ఇచ్చి రైతులు ను అదుకోవాలని గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని రైతులు వ్యవసాయానికి సాగునీరు లేక సాగు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. కావున రైతుల కు సాగు కోసం తుంగభద్ర నుంచి మాకు రావాల్సిన వాటా సాగునీరు మాకు అందించాలని కోరారు. దిగువనున్న తాడిపత్రి, సింగన మల,గుంతకల్లు నియోజకవర్గల అభివృద్ధికి తోడ్పడాలని విన్నవిం చారు.ఈ సమస్యతో వ్యవసాయం చేసే రైతులకు వివాహాల కోసం అమ్మాయిల్ని ఇవ్వడానికి తల్లిదండ్రులు ముందుకు రావడంలేదని, రైతులు తన దృష్టికి తీసుకుని వచ్చినట్లు హాస్యం చేశారు.



05

# డ్రైనేజిల్లో పూడికతీత పనులు సక్రమంగా నిర్వహించాలి.

### నగర పాలక సంస్థ ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ పీవీవిఎస్ మూర్తి












## సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసు రభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వ ర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు బి.అమానుల్లా బాబా వారి కుమారుడు బి. సోనునిఘన్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి వారి తాత నబిరసూల్ సహకరిం చారన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, కిష్టప్ప, నబిరసూల్, నల్లప్ప, రవికుమార్, మణిదీప్, లక్ష్మీనారాయణ, పుష్ప, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోండి : ప్రిన్సిపల్ కే అష్రఫ్ అలీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూర్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ తుది దశ కౌన్సిలింగ్ ముగిసిన నేపథ్యంలో మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ విధానంలో భర్తీ చేయనున్నట్లు, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కే. అష్రఫ్ అలీ, వై సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.



గురువారం ప్రిన్సిపాల్ అశ్రఫ్ అలీ స్పాట్ అడ్మిషన్ వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో ఇన్ ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్ కోర్సులలో తక్షణ ప్రవేశాలకు షెడ్యూల్ ప్రకటించినట్లు చెప్పారు. అడ్మిషన్ల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ ఆదేశాల మేరకు పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు ఖాళీ సీట్ల కోసం దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. పాలిటెక్నిక్ లో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను శాఖలు, క్యాటగిరీల వారీగా జూలై 27న నోటీస్ బోర్డులో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, నిర్దేశించిన రుసుముతో 2024 జూలై 31వ తేదీన ఉదయం 10గంటలకు వ్యక్తిగతంగా విద్యార్థులు సీట్లు ఆశిస్తున్న పాలిటెక్నిక్ లకు హాజరుకావాలని కన్వీనర్ స్పష్టం చేశారు. పాలీసెట్ కౌన్సిలింగ్ ద్వారా ఇప్పటికే కేటాయింపు పొందిన కోర్సుల్లో ప్రవేశం తీసుకున్న అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్ కు అర్హులు కాదన్నారు. ప్రవేశం పొందిన అభ్యర్థులు పూర్తి ఫీజు రూ.4700లతో పాటు కౌన్సిలింగ్ ఫీజు రూ.1100లు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు రూ.350లు వెంటనే చెల్లించవలసి ఉంటుందని గుర్తు చేశారు. స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించదని ప్రిన్సిపల్ కే. అశ్రప్ అలీ తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల వివరాలు కోసం జనరల్ హెడ్ ఆఫ్ సెక్షన్ ను ఈ ఫోన్ నెంబర్ (9177942568)తో సంప్రదించాలని సూచించారు.

## ఢిల్లీలో వైసిపి ధర్నా విజయవంతం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎంపీ ,ఎమ్మెల్యేల పై జరుగుతున్న అరాచక దాడులను నిరసిస్తూ ఢిల్లీలో మాజీ సీఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా విజయవంతంగా ముగిసిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో కూడేరు మండల వైసిపి మండల అధ్యక్షులు జల్లిపల్లి రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూడేరు మండల ఎంపిపి వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 30 రోజుల్లో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి దాడులను అరికట్టాలని ఢిల్లీలో దేశవ్యాప్త ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో భాగంగా ధర్నా చేయడం జరిగిందన్నారు. ఈ ధర్నాకి సమాజ్ వాజ్ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ , టిఎంసి కాంగ్రెస్ ,అన్న డిఎంకె, శివసేన పార్టీ ఇతర పార్టీల మద్దతు తెలిపారన్నారు. ఆంధ్రప్రదేశ్లో జరిగిన అరాచకాలను ఎండగట్టారని, వైయస్సార్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం స్పందించి ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న ఆరాచకాలకి అడ్డుకట్ట వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలిపారన్నారు. కేంద్రంలో బడ్జెట్ సమావేశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా చెప్పకుండా అమరావతి రాజధానికి రూ .15 వేల కోట్ల రూపాయలు అప్పుగా ఇస్తామని ,పోలవరం పూర్తి చేస్తామని చెప్పారన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇది మా ఘనతని చెప్పుకుంటున్నాడన్నారని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వస్తే అమ్మ ఒడి ప్రతి విద్యార్థికి రూ .15,000 ఇస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఉచిత పంటల బీమా గురించి రాష్ట్ర బడ్జెట్లో ఏమి మాట్లాడలేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైయస్సార్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి రమణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సిపివీరన్న, వైస్ ఎంపీపీ దేవా సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.





## ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు పోయి వ్యాన్ బోల్తా

### రైతుల గోడు పట్టించుకునే విద్యుత్ అధికారులు లేరా

**కనేకల్లు, మేజర్ న్యూస్:**

కనేకల్ మండల కేంద్రంలో ఉండే లతీఫ్, ఆంజనేయులు, కుల్లాయ స్వామి అను ముగ్గురు రైతులు తన పొలంలోని ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల కోసం ఉరవకొండకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో వ్యాన్ బోల్తా పడి లతీఫ్ అనే రైతుకు ఎదపై చాతి నొప్పి రావడంతో మరో ఇద్దరికి స్వల్ప గాయాలతో కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బళ్లారికి పంపించారు. వారు తెలిపిన వివరాల మేరకు కనేకల్ విద్యుత్ కేంద్రం నందు ఏఈ లేనందున రైతు సమస్యలు పట్టించుకునే నాథుడే లేరని రైతులు వాపోయారు. గత పది రోజుల క్రితం ఇదే ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో మరమ్మత్తుల కోసం జిల్లా కేంద్రం అనంతపురం తీసుకువెళ్లి మరమ్మత్తుల చేయించు కుని తిరిగి తమ పొలంలో బిగించి నామన్నారు. బిగించిన పది రోజులకే మరల మరమ్మత్తులకి లోన్ అయింది. అధికారులు ఎవరూ పట్టించుకోవడంతో తామే వాహ నంలో తీసుకువెళ్లి ఉరుకొండలో మరమ్మత్తులు చేయించుకుని తిరిగి వస్తున్న సమయంలో వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది అని తెలిపారు. అటువంటి వస్తున్న రాయదుర్గం మాజీ సూర్య ఇన్చార్జి లోక్నాథ్ రైతును తమ కారులో ఎక్కించుకొని కనేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్చారు. సూర్య మాజీ ఇంచార్జ్ చేసిన ఈ పనికి రైతులు శభాష్ సూర్య ఇంచార్జ్ అని కొనియాడారు. కనేకల్ మండలం అంటనే వ్యవసాయానికి పెట్టింది పేరు కానీ ఇక్కడ విద్యుత్ సరఫరా ఎక్కువగా ఉంటుంది కాబట్టి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేదని రైతులు తెలిపారు. వేలాపాల లేకుండా విద్యుత్తు కోతలు. ట్రాన్స్ఫారం పాడైపోతే అధికారులు తీసుకువెళ్లి మరమ్మతులు చేయించి తిరిగి రైతులకు అప్పగించాలి. కానీ ఏఈ నే ఉరవకొండకు పోయి చేయించుకోవాలని చెప్పడంతో ఉరవకొండలో ఏడి ప్రైవేట్ వ్యక్తులతో మరమ్మత్తులు చేయించుకోవాలని చెప్పడంతో రూ.6000లు చెల్లించి మరమ్మత్తులు చేయించుకున్నాము అని రైతులు తెలిపారు. కానీ అధికారులు ఎవరు తమ గోడు పట్టించుకోకపోవడంతో తామే స్వయంగా డబ్బు పెట్టుకొని మరమ్మత్తులు చేయించుకుంటామని రైతుల వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల సమస్యలు తీర్చేలా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.



## ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో సుబ్బరాజు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ప్రజలు ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొం డ ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. గురువారం పట్టణంలోని సచివాలయం 2 లో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని ఎంపీడీవో సుబ్బరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరం ఇంకా రెండు రోజులు అందుబాటులో ఉం టుందని మండల ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల ప్రయోజనార్థం ఆధార్ నమోదు, ఆధార్ లో తప్పుగా నమోదైన వివరాలను సరిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా సచివాల యం రికార్డులను పరిశీలించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేసే పౌర సేవలను ప్రజలకు అందే విధంగా సచివాలయం సిబ్బంది తమ వంతు విధులు నిర్వర్తించాలని, విధుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి పోసా చంద్రమౌళి, పరిపాలన అధికారి జయరాములు, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పాల్గొన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో ని 30 వ వార్డులోని భగత్ సింగ్ నగర్ లో 30వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున వీధిలైట్లు మరమ్మతులు చేపట్టారు.ఇందులో భాగంగా గత కొంత కాలంగా వీధిలైట్లు వెలగకపోవడంతో గురువారం వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రజా సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారంతో స్థానిక ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. అనంతరం వార్డులో పర్యటిస్తూ ప్రస్తుతం వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఇంటి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.



## శీర్పి, కాలువపల్లి గ్రామ సచివాలయంలో "ఆధార్ స్పెషల్ క్యాంప్స్" : ఎంపీడీవో పరిశీలన

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జీఎస్డబ్ల్యూఎస్ జిల్లా ఇంచార్జ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు, గురువారం బెలుగుప్ప మండలంలోని శీర్పి, కాలువపల్లి గ్రామ సచివాలయాలల్లో షెడ్యూలు ప్రకారం నిర్వహించబడుతున్న "ఆధార్ స్పెషల్ క్యాంప్స్" లను పరిశీలించిన అనంతరం గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేసి ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం అనగా 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు " ఆదార్ స్పెషల్ క్యాంప్స్" షెడ్యుల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, ఈవో ఆర్డీ మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఉమాదేవి, డిజిటల్ అసిస్టెంట్ జగదీశ్వర్ నాయక్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఎస్టీ కమిషన్ మెంబర్ జన్మదిన వేడుకలు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు జరిగాయి. గురువారం పుట్టపర్తి లోని శిల్పారా మంలో స్నేహితులు,శ్రేయోభిలాషులు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. శిల్పారామంలో కేక్ కట్ చేసి వడిత్యా శంకర్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వడిత్యా శంకర్ నాయక్ మరిన్ని ఉన్నత పదవులు పొంది, ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పూజారి తిరుపాల్ నాయక్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయ కులు శ్రీనివాస్ నాయక్,కదిరి జడ్పిటిసి రాధాకృష్ణ నాయక్, జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్, బంధుమిత్రులు,గిరిజన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# మంత్రిని కలిసిన ఇన్ సర్వీస్ నర్సింగ్ సిబ్బంది

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఇన్ సర్వీస్ నర్సింగ్ సిబ్బంది గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ఇన్ సర్వీస్ నన్స్ ఫిమేల్ పారామెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కోకిల చాముండేశ్వరి, కార్యదర్శి ఎం సుభద్ర లు మంత్రిని కలిసి ఎలాంటి పదోన్నతులు లేకుండా తాము పదవీ విరమణ చేస్తున్నామని తమకు న్యాయం చేయాలని మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎం పి హెచ్ ఫిమేల్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన తమకు ఇన్ సర్వీస్ లో ఏఎన్ఎం జీఎన్ఎమ్ కోర్సులను పూర్తి చేసుకొని వైద్య ఆరోగ్య శాఖలో 20 ఏళ్ల సర్వీస్ ఉన్నప్పటికీ ఎలాంటి పదోన్నతి లేకుండా పదవి విరమణ చేస్తున్నామంటూ ఆయన ముందు వాపోయారు. తదుపరి అవకాశం కలిగినప్పుడు ఇంటర్ బేసిక్ తో కేవలం రెండు నుంచి 4 సీట్లు మాత్రమే ఒకొక్క జోనల్ కి కలిగి ఉండి 3 నుండి మూడున్నర సంవత్సరం జి ఎన్ ఎం ట్రైనింగ్ ఇన్ సర్వీస్ లో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో చేసినయెడల అనగా దరిదాపుగా ఐదు సంవత్సరాలు ట్రైనింగ్ ఐతే మాకు డిప్లమో సర్టిఫికెట్ ఇచ్చారు ఆ తరువాత సీనియారిటీ బేసిస్ లో ఖాళీగా ఉన్నప్పుడు మాత్రమే 20% ట్రాన్స్ఫర్ బై అపాయింట్మెంట్ స్టాఫ్ నర్స్ (ప్రమోషన్) ఇచ్చారు ఇలా స్టాఫ్ నర్స్ గా ఐదు నుండి 16 సంవత్సరాలు చేసిన కూడా తదుపరి పదోన్నతి ఛానల్ మాకు ఇప్పటికీ ఏర్పాటు కాలేదు ఏఎన్ఎం నుండి స్టాఫ్ నర్స్ గా ప్రమోషన్ తీసుకోవడం వలన ఏ ఎన్ ఎం చేసిన సర్వీస్ అంతా కూడా జీరో అయిపోయినది జీతము విషయములో మేము అప్పటికే స్టాఫ్ నర్స్ బేసిక్నీ దాటి పోవడం వలన మాకు ఆర్థికంగా ఎదుగుదల జరగలేదు ఇంకా స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు కోల్పోయాము పోనీ స్టాఫ్ నర్స్ లో అయినా సీనియారిటీ వస్తుంది అనుకుంటే అది కూడా రాలేక జూనియర్ గా మిగిలి పోయాము దరిదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా 178 మంది పైగా15 నుండి 20 సంవత్సరాలు రెగ్యులర్గా ఉద్యోగం చేసిన వాళ్లము ఇప్పుడు అందరూ ఫ్రెష్ అపాయింట్మెంట్ గా జూనియర్ కింద పనిచేయాల్సి వస్తోంది ఎందుకంటే మేము ఏ రోజైతే ప్రమోషన్ తీసుకుంటాము ఆ రోజు నుంచి ఆ పోస్ట్ కి ఫ్రెష్ అపాయింట్మెంట్ కిందికి వస్తాము మా పాత సీనియారిటీ అంతా జీరో సర్వీస్ అవుతుంది. డైరెక్ట్ జి.ఎన్.ఎం చేసి ఫ్రెష్ గా అప్పాయింట్ అయినా స్టాఫ్ నర్స్ కంటే,15 నుండి 20 సంవత్సరాలు ఎ.ఎన్.ఎం సర్వీస్ లో పనిచేసినప్పటికి మేము వాళ్ళ కంటే జూనియర్స్ గా మిగిలిపోయి వున్నాము. ప్రమోషన్లో అప్పటి పరిస్థితుల రీత్యా నెక్స్ట్ ప్రమోషన్ ఛానల్ ఉందా లేదా అని మేము విచారణ జరపకుండా ఇప్పుడు ఇచ్చిన జీవోలాగే హడావిడిగా ప్రమోషన్ తీసుకున్నాము అప్పుడు మేమంతా కొత్త బ్యాచ్ కనుక ప్రమోషన్ అనగానే చదువు కున్నాము కాబట్టి తీసుకున్నాము. చదువంటే ప్రాణము పెట్టి ఎదుగుదల కావాలనే ఉద్దేశంతో ఎన్నో ఇబ్బందులకు ఓర్చి కొని చక్కగా ట్రైనింగ్ అయి తిరిగి డ్యూటీలో జాయిన్ అయ్యి మా విధులు నిర్వర్తిస్తూ వున్నాము. తమకు న్యాయం చేయాలని అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసి సమస్యను వివరించారు.

# ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణ మేళా



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురము విద్యుత్ నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారు నగరంలోని స్వయం సహాయక సంఘముల వారికి 3,51,000 లక్షల రుణాలను మొత్తము 18 సంఘాల వారికి బ్యాంక్ ప్రాంతీయ ఉప అధికారి సవ్యసాచి జైనా వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రుణములను పొందిన మోక్షిత స్వయం సహాయక సంఘ లీడర్లు అరవింద లక్ష్మి, మాధవిలు మాట్లా డుతూ తమ అవసరములకు తగ్గట్లుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారు రుణములను సకాలములో అందిస్తూ మా జీవితములలో వెలుగులు నింపుతున్నారని, అలాగే తాము కూడా బ్యాంక్ కు సరైన సమయమునకు రుణాలను తిరిగి చెల్లిస్తున్నట్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమములో శాఖ నిర్వహణ అధికారి అనీష్ మాట్లాడుతూ తమ బ్యాంక్ హౌసింగ్ రుణాలు, వ్యక్తిగత రుణాలు, ఎడ్యుకేషనల్ లోన్లు, వాహన రుణాలు, పారిశ్రామిక వేత్తలకు కావలసిన రుణములను విరివిగా అందచేస్తున్నట్లు తెలియచేశా రు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు నారాయణస్వామి, సుగుణ, కళావతి, పార్వ తి, జయంతి, శిరీష, వేణుగోపాల్, బ్యాంక్ అధికారులు కవిత. జ్యోత్స్న, సౌజన్య, రజి య, సునీత మరియు బ్యాంక్ ఖాతాదారులు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు.

# అవినీతికి కేరాఫ్ బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి...

**నలుగురు వ్యక్తులను వారదులుగా పెట్టుకొని వసూళ్ల పర్వం...**

**వాల్మీకి జయంతోత్సవాల్లో రూ .10 లక్షలు చేతివాటం...**

**తక్షణమే సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్...**

**అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల కండువాలతో నిరసన**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలి ఎక్కడ పనిచేసిన అక్రమార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి, జనసేన విద్యార్థి విభాగం సిద్దు, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సి ఆర్ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నల్ల కండువాలు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ... డిడి కుష్బూ కొఠారి ఎక్కడ పనిచేసిన తనదైన అవినీతి ముద్ర వేసుకున్నారన్నారు. నలుగురు వ్యక్తులను వారదులుగా పెట్టుకొని వారి ద్వారా వసూళ్ల పర్వాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. వార్డెన్ లను బెదిరించడం, వేధించడం, అక్రమ డిప్యూటేషన్ల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఈడిగా ఉన్న సమయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి ఇతర ఉత్సవాల్లో రూ 10 లక్షలకు పైగా చేతివాటం ప్రదర్శించారని కార్యాలయ వర్గాలే బాహాటంగా చెబుతున్నాయన్నారు. విచారణ అధికారులను కూడా ప్రలోభాలకు గురి చేయడం లేదా తప్పు దోవ పట్టించడంలో డిడి కుష్బూ కొఠారి సిద్ధహస్తురాలని ఆరోపించారు. తక్షణమే ఆమె అవినీతిపై విచారణ జరిపించడంతోపాటు సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని పృథ్వి, సిద్దు, వినోద్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# గోల్‌మాల్...

▸▸ మొదటి పేజీ తరువాయి

అక్కడి మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లినా ఆయన మౌనంగా ఉండడం చూస్తే అనుమానాలకు బలం చేకూర్చేలా ఉంది.

## మేము సిద్ధంగా ఉన్నాం.. : పి ఆర్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్

ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలం, కూడేరు ఆదర్శ పాఠశాలలో మొదటి విడత నేడు పనుల్లో అవినీతి జరిగిందని కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల దినోత్సవం రోజు ఏదో కార్మిక సంఘం ఫిర్యాదు చేసిందని తెలిసింది, అయితే విచారణ జరిగేలా తమకు ఇంకా సర్వ శిక్ష అభియాన్ నుండి ఉత్తర్వులు రాలేదని, కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరపాలని ఉత్తర్వులు వచ్చిన మరుక్షణమే తాము సైతం విచారణ జరిపి దోషులకు శిక్ష పడేలా చూస్తామని పి ఆర్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ "మేజర్ న్యూస్"కు సెలవిచ్చారు. అయితే మొదటి విడత ఏ ఏ పాఠశాలకు ఎంతెంత నిధులు మంజూర య్యాయి.. ఎంత ఖర్చయ్యాయి అన్న విషయాలు మాత్రం తనకు స్పష్టంగా తెలియదని, తెలుసుకొని తెలియజేస్తానని "మేజర్ న్యూస్"కు తెలిపారు.

## నాడు నేడులో అవినీతిని నిగ్గు తేల్చాల్సిందే!!

ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలం, కూడేరు ఆదర్శ పాఠశాల ఎస్టీ కాలనీ, కొర్రకోడు, కమ్మూరు ప్రాథమిక పాఠశాలలో జరిగిన నాడు నేడు పనులపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు ప్రభుత్వ సొమ్ము రికవరీ చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం. కృష్ణమూర్తి డిమాండ్ చేస్తున్నాడు. ఇదే విషయంపై జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో ఫిర్యాదు చేశామని తెలిపారు. దోషులు ఎంతటి వారైనా దుర్వినియోగమైన ప్రభుత్వ సొమ్మును తెలుగుదేశం యువ నేత , రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు రికవరీ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

• ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం

# అనంతపురం జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాలలో పూర్తిగా నయమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి వ్యక్తి ని కుష్టు వ్యాధి పరీక్షలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి. దేవి, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీబీ. జిల్లా అధికారి డా.అనుపమ జేమ్స్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డా.శ్రీదేవి, డిపిఓ ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# కౌలు కార్డులపై అవగాహన

**పామిడి, మేజర్ న్యూస్ :** మండలం లోని వంకరాజు కాలువ, కండ్లపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలలో కౌలు కార్డు(క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డు–సీసీఆర్సీ)లపై రైతులకు గురువారం మండల వ్యవసాయాధికారి లీనావసుంధర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పట్టాదారుడు భూమిని బీడుగా పెట్టకుండా కౌలు రైతులకు భూమిని కౌలుకు ఇవ్వాలని సూచించారు. ఆ భూమిపై కౌలు రైతుకు పంటవరకు మాత్రమే హక్కు ఉంటుందన్నారు. ఈ కార్డుకు 11 నెలలు మాత్ర కాలపరిమితి ఉంటుందన్నారు. అనంతరం హరిత అనంతలో భాగంగా రైతు సేవా కేంద్రాల వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, వంకరాజుకాలువ సర్పంచు తలారి లక్ష్మిదేవి, మాజీ ఎంపీటీసీ రాముడు, రైతులు ఈరప్ప, పుల్లన్న, సుబ్రహ్మణ్యం, నాగభూషణం, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు కార్డు దరఖాస్తుకు రైతు సేవా కేంద్రాల ద్వారా అవగాహన : వ్యవసాయాధికారిణి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలము నందు పంట పొలాలను కౌలుకు సాగు చేసే రైతులకు కౌలు కార్డు అప్లై చేసుకొనుటకు ప్రభుత్వం వారు గ్రామాల యందు రైతు సేవా కేంద్రాముల ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగినదని మండల వ్యవసాయ అధికారిణి తెలియచేశారు. కావున కౌలు కార్డుకు అప్లై చేసుకొనే వారు భూ యజమాని పాసు పుస్తకము, ఆధార్ కార్డు, కౌలు రైతు ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని రైతు సేవ కేంద్రము యందు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని, కౌలు కార్డు లేనిచో ప్రభుత్వ పథకాలు రావని కావున కౌలు చేసే ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయధికారి రైతులకు సూచించారు.



## పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల అభివృద్ధి కోసం నిపుణుల ప్రసంగం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** పివి కేకే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యొక్క అంతర్గత నాణ్యత హామీ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిపుణుల ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జపాన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఐజు సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఒగవా యోషికా విచ్చేశారు. ఈ కార్యక్రమం బిటెక్ 2, 3వ సంవత్సరం విద్యార్థుల విద్యా అనుభవాన్ని మెరుగు పరచడానికి ఉద్దేశించబడింది. కుమారి సాయి హిమజా చేసిన ఆహ్వాన నృత్యంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ప్రొఫెసర్ యోషికా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. బి. రమేష్ బాబు, ప్రిన్సిపల్‌బీ డా. పి. దీప్తి జోర్ధన, కన్వీనర్, ఐ క్యు ఏసి వైస్ ప్రిన్సిపల్, డా. కె. మనోహర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఆనంద్ దంపెళ్ళ పాల్గొన్నారు. ప్రొఫెసర్ యోషికా సౌత్ పోల్–అయికెన్ బేసిన్ యొక్క ఆటోమేటిక్ స్పెక్ట్రల్ క్లాసిఫికేషన్ మ్యాప్ పై కట్టిపడేసే లెక్చర్‌ను అందించారు. ఈ సరికొత్త పరిశోధన విద్యార్థులను ఆకట్టుకోవడమే కాకుండా వారికి విలువైన సమాచారాన్ని అందించింది. లెక్చర్ ప్రారంభానికి ముందు, చైర్మన్ డా. పల్లె కిషోర్, ప్రొఫెసర్ యోషికా, యూనివర్సిటీ ఆఫ్ ఐజు, పీవీకే కే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) అవకాశం పరిశీలించారు. ఈ నిపుణుల ప్రసంగం విద్యార్థులకు అద్భుతమైన విద్యా అవకాశం అందించి, రెండు సంస్థల మధ్య భవిష్యత్ సహకారానికి మార్గం సుగమం చేసింది.

## సాగు, తాగు నీటికి నిధులు మంజూరు చేయండి...

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంత్రి నిమ్మల రామానాయుడును కోరిన సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలో ప్రధా న సమస్యగా ఉన్న సాగు, తాగు నీటి సమస్య పరిష్కారానికి అవస రమైన నిధులు మంజూరు చేయా లని నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విన్నవించారు. అసెంబ్లీ సమావేశ భవ నంలో గురువారం ఆమె ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మంత్రి వర్యులు నిమ్మల రామనాయుడు గారిని, వేర్వేరుగా కలిసి నియోజకవర్గ సాగు,తాగు నీటి, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు యం.పి.ఆర్ డ్యాం ప్రధాన గేట్లు, ఐదవ డిస్టుబ్యూటరీ కాలువ పనుల పై క్షుణంగా తెలిపారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. పుట్లూరు, యల్లనూరు మండల రైతులకు అవసరమైన సాగునీరు అందించే గండికోట కాలువ సమస్యను ఆమె తెలిపారు. ఎంపీ ఆర్ డాం మరమ్మత్తులు, గండికోట ను క్షేత్రస్థాయిలో స్థాయిలో ఈ సమస్యలను పరిశీలించి నియోజకవర్గ రైతన్నల సాగునీటి, ప్రజల తాగునీటి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి వివరించడం జరిగినది. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించండి

### - డీవైఈఓ నాగరాజు



**పామిడి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్య సించే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని డీవైఈఓ నాగరాజు పేర్కొ న్నారు. పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గురువారం నూతన జాతీయ విద్యా విధానం శిక్ష సప్తహ్ వారోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డీవైఈఓ నాగరాజు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తల్లిదండ్రుల శ్రమను, కష్టాన్ని గుర్తించి చదువుకోవాలన్నారు. అప్పుడే విద్యలో రాణించగలరన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కళలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులుగా పిల్లలుపై ఉందన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయానాయక్, ప్రధానోపాధ్యాయుడు రాముకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగి కొనఊపిరితో వస్తే ప్రాణభిక్ష పెట్టారు

### ఆసుపత్రి దేవాలయం, వైద్యులు దేవుళ్ళు

### ఒక్క పైసా ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని అందించారు

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ఆర్థో వైద్యుల సేవలు

అనంతపురం క్రైం , మేజర్ న్యూస్ :





**కొను ఊపిరితో వస్తే ప్రాణ బిక్ష పెట్టి పునర్జన్మను ప్రసాదించారని తాడిపత్రికి చెందిన లారీ డ్రైవర్ నాగేశ్వరరావు స్పష్టం చేశాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్థో విభాగం వైద్యులు పునర్జన్మను ప్రసాదించారని కన్నీటి పర్యంతమయ్యాడు. ఈనెల రెండవ తేదీన గార్లదిన్నె మండల సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న లోలూరు స్పీడ్ బ్రేకర్ వద్ద ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఐచర్ ఢీకొన్న సంఘటనలో తాడిపత్రికి చెందిన నాగేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. నడుము నుంచి కింద కాలు వరకు రెండు కాళ్లలో కూడా పెద్ద సంఖ్యలో గాయాలు ఉన్నాయి. దీంతో అతనిని అత్యవసర వైద్య విభాగంలో చేర్చారు. ఇక అతనిని పరీక్షించిన వైద్యులు తప్పనిసరిగా శస్త్ర చికిత్స చేయాలని సూచించారు.**



### ప్రాణ బిక్ష పెట్టారు

నా పేరు నాగేశ్వరరావు, నేను తాడిపత్రిలోని కృష్ణాపురం ఆరవ క్రాస్ కు చెందిన వాడిని. ఈనెల రెండవ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాను. బ్రతుకు మీద ఆశ పూర్తిగా లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఒక దేవాలయం, వైద్యులు దేవుళ్ళు, ఇక్కడి నర్సులు నిజంగా పూజారులు. 20 ఏళ్ల నుంచి డ్రైవర్ గా పనిచేస్తున్నాను తన కష్టం చూసి ఫైనాన్స్ వారు ఎలాంటి పేమెంట్ లేకుండా ఉచితంగా ఐచర్ను అందించారు. మూడు నెలలుగా సాఫీగా సాగుతోంది. లోలూరు వద్ద ఒక్కసారిగా ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో తాను నిస్సహాయ స్థితిలో ముందు వెళ్తున్న లారీని ఢీకొన్నాను. తీవ్ర గాయాల పాలైన తనను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. గత 23 రోజుల నుంచి ఎంతో కష్టపడి నాకు వైద్యాన్ని అందించారు. ప్రస్తుతం నేను పూర్తి ఆరోగ్యంగా ఉన్నాను. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తిగా ఉచితంగా వైద్యాన్ని అందించారు. ఇందుకు సహకరించిన వైద్య బృందానికి చేతులెత్తి మొక్కుతున్నాను.

**-నాగేశ్వరరావు,**
**ఐచర్ డ్రైవర్, తాడిపత్రి,**

ఇక అక్కడి నుంచే ఈ మొత్తం వ్యవహారం నడిచింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు లకు ఆర్థోవిభాగం హెచ్ ఓ డి డాక్టర్ ఆత్మారాం మొత్తం వివరాలు వివరించారు. అతని పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందంటూ తెలియజేశారు. దీంతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వారి సూచనలతో ఆర్థోవిభాగానికి చెందిన ఇతర వైద్య బృందం అతని ప్రాణాలను కాపాడాలని కార్యం సిద్ధం చేశారు.

### శస్త్ర చికిత్స సాగింది ఇలా..

తీవ్రమైన గాయాలతో అధిక రక్తం కోల్పోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న డ్రైవర్ నాగేశ్వరరావును గమనించిన ఆర్థోవిభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య సేవలు అవసరమని గుర్తించారు. ఏకంగా అత్యాధునికమైన వైద్య సేవలతో అతని ప్రాణాలను రక్షించాలని పూనుకున్నారు. ఏకంగా ఆరు శస్త్ర చికిత్సలను ఐదుసార్లు రక్తం ఎక్కించి పూర్తిస్థాయిలో అతనికి వైద్య సేవలను అందజేశారు. తాను ఎప్పటికీ బ్రతకనని అనుకున్న అతనికి ఏకంగా ప్రాణభిక్ష పెట్టి సామాన్య జీవితాన్ని గడిపేలా తీర్చిదిద్దారు. ఈ బుధవారం ఆఖరి శస్త్ర చికిత్సను ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఆదేశాలతో పూర్తి చేశారు. ప్రస్తుతం అతను పూర్తిగా కోలుకున్నాడని వైద్య బృందం తెలియజేసింది.

### ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా వైద్యం

నాలుగు లక్షల వ్యయం అయ్యే శస్త్ర చికిత్సలకు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా ఉచితంగా వైద్యాన్ని అందజేశారు. ఇంప్లైంట్స్, పీ ఎఫ్ ఎన్, ఇంటర్ లాకింగ్ కూడా చేసి అత్యుత్తమమైన వైద్య ప్రమాణాలతో వైద్యాన్ని అందించారు. ప్రస్తుతం ఆరు శస్త్ర చికిత్సలు పూర్తి అయిన ఆరోగ్యంగా ఉన్నాడు. శస్త్ర చికిత్సలు పూర్తయిన నేపథ్యంలో త్వరలో అమర్చిన ప్లేట్లకు సంబంధించి రాడ్లను తొలగించి అతనిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలియజేశారు. ఇందుకోసం వైద్య బృందం ప్రత్యేకంగా కార్యాచరణను రూపొందించి ప్రణాళిక బద్ధంగా వాటిని అమలు చేసి వైద్యాన్ని అందించారు. ఎంతో కష్టపడి ఇలాంటి వారికి వైద్యం అందించి ప్రభుత్వ వైద్యశాలల ఖ్యాతిని పెంచాలని ప్రత్యేక దృష్టితో ఇలాంటి చికిత్సలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వారు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు వారి ప్రోత్సాహంతోనే తాము ఇంత పెద్ద సంఖ్యలో శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేస్తున్నామని ఆర్థోవైద్య విభాగం బృందం తెలియజేశారు. వారి తోడ్పాటు మరింతగా లభిస్తే మరిన్ని వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వారు స్పష్టం చేశారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ ను కలిసిన నటేష్ చౌదరి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసును టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహన కార్యదర్శి నటేష్ చౌదరి గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తాను చేసిన కృషిని గుర్తించి , నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా.. చంద్రబాబు నాయుడు సైనికుడిగా అనేక సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పనిచేశానని, రైతులకు ఎంతో మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉన్న అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నటేష్ చౌదరి పార్టీకి చేసిన సేవలను కొనియాడుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ మీకు సముచిత స్థానం కల్పించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పట్టణ,రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రిలో పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ మురళీకృష్ణ గురువారం తనిఖీ చేశారు. అలాగే డిఎస్పి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఎస్పీ రాకతో డీఎస్పీ జనార్ధన్ నాయుడు, రూరల్ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. తనిఖీలో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రత రీత్యా క్రమబద్ధీకరణ కోసం పోలీస్ స్టేషన్లో తనిఖీ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా తాడిపత్రిలో పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ తనిఖీ చేయడం జరిగిందన్నారు.అలాగే రౌడీషీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. మట్కా, గంజాయి లాంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే బైండోవర్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. వీటిని ప్రోత్సహించిన వారు కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా..

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నల్లమాడలో తాగునీటి సమస్యతో అనేక ఇబ్బందులకు గురవు తున్న విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ రామావత్ భారతి ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. గత ఐదు రోజుల క్రితం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడంతో తాగు నీటి సమస్య ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ మరమ్మ తులు చేయడానికి కదిరికి తరలించడంతో తాగునీటి సమస్య నెలకొంది. ప్రధానంగా సత్యమ్మ సర్కిల్, మేదర కాలనీ, అక్కమ్మ గారి వీధి, హై స్కూల్ వీధి తదితర ప్రాంతాలను తాగునీటి సమస్య ఉంది. దీంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు కార ణంగా మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచి నీటి సమస్య తీరుస్తు న్నట్లు సర్పంచ్ తెలిపారు. అంతే కాకుండా సకాలంలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రజలకు తాగునీరు అందిం చడం ప్రజలు హర్షిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

## స్పాట్ అడ్మిషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుండుమల గ్రామం లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిఉన్న సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్ ల ద్వారా భర్తీ చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ ఓ ప్రకటన లో తెలిపారు.ఇందుకు పదవ తరగతి పాసైన లేదా ఇంటర్ ఫెయిల్ అయినా విద్యార్థులు అర్హులని , స్పాట్ అడ్మిషన్ కు అర్హులైన విద్యార్థులు సంభందిత పత్రాలు వెంట తెచ్చుకోవాలని ,ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. స్పాట్ అడ్మిషన్ దరఖాస్తులు 25-7-2024 నుండి 31-7-2024 వరకు నిర్వహిస్తామని,ఆయన తెలిపారు.వివరాలకు 9866631405,9182040709 నంబర్లకు సంప్రదించగలర ని ప్రిన్సిపల్ మద్దిలేటి తెలిపారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా భాద్యతలు చేపట్టిన కేవి మురళీ కృష్ణను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభు కుమార్ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగచ్చాలు అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ఎస్సీ ,ఎస్టీ ప్రజలు పోలీస్ స్టేషన్లో వెళితే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని నూతన ఎస్పీని నాయకులు కోరారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివ శంకర్, ప్రధాన కార్యదర్శి మలోబులు, రాజు,బండి నరసింహులు ,మహేష్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించి, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి శివప్రసాద్ యాదవ్ సూచించారు. గురువారం జిల్లా ఆర్టీవో కార్యాలయంలో వాహదారులకు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి శివ పసాద్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల లైసెన్సుల కోసం జిల్లా కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై తప్పనిసరిగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వాహన దారులు కూడా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచుకొని, వాటిని పాటించి రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో రవాణా డిప్యూటీ కమిషనర్ అనంతపురం ఎం.వీర్రాజు, ఆర్టిఏ కార్యాలయ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పరిరక్షణపై దృష్టి సారించాలి

### - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణపై దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. నగరంలోని 2వ డివిజన్ పరిధిలోని కల్పనా జోష్ కాలనీలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో మేయర్ మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి మొక్కలు నాటుతామని చెప్పడం చాలా అభినందనీయమన్నారు. ప్రజలు అడిగిన వెంటనే నగరపాలక ఆధ్వర్యంలో మొక్కలను సరఫరా చేశామన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం ద్వారా ప్రాణవాయువు లభించడంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు పండగ రోజులకు మొక్కలు నాటడాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ప్రజలందరీ సహకారంతో నగరాన్ని పచ్చని నగరంగా మారుద్దామని పిలుపునిచ్చారు.

### తక్షణమే పైపులైన్ ఏర్పాటు చేయండి

కాలనీకి తాగునీటి సౌకర్యం లేదని ప్రజలు మేయర్‌కు తెలియజేయడంతో తక్షణమే పైపు లేని ఏర్పాటు చేయాలని డి ఈ చంద్రశేఖర్ కు మేయర్ ఆదేశించారు. వెంటనే ఏర్పాటు చేస్తామని



ఈ సందర్భంగా డి ఈ మేయర్ కు వివరించారు. కాలనీలో రోడ్డు సౌకర్యం లేదని తెలియజేయడంతో రోడ్డు ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదన సిద్ధం చేసి టెండర్ పిలిచి రోడ్డు సౌకర్యం కల్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మేయర్ ఆదేశించారు. హెచ్ ఎల్‌సి కాలవలో పూడిక ఎక్కువగా ఉండడంతో నగరపాలక ఆధ్వర్యంలో చేపట్టినటువంటి పూడికతీత పనులను మేయర్ పరిశీలించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి ప్రసన్న లక్ష్మి,ఏఈ విజయ్ బాబు,వైసీపీ నాయకులు రవి,శీనా, బిందెల నాగేంద్ర, రాజా, స్థానికులు రాజశేఖర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల వద్దే మిగులు చౌక బియ్యం!!

### - వందల క్వింటాళ్లు రికవరీ ఎలా చేస్తారో??

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో గోరంట్ల, చిలమత్తూరు మండలాల పరిదిలో ఉన్న చౌకధాన్యం దుకాణం నిర్వాహకుల వద్ద సుమారు 700 వందల క్వింటాళ్ళ మిగులు (బఫర్)బియ్యం ఉన్నట్లు తెలుస్తోంది. గోరంట్ల పట్టణంలోని చౌకధాన్యం నిలువ గోదాము నుంచే గోరంట్ల, చిలమత్తూరు మండలాల్లోని చౌక ధాన్యం దుకాణాలకు బియ్యం, బేడలు, గోధుమ పిండి సరఫరా చేస్తుంటారు. ఈ రెండు మండలాల పరిధిలో 91 మంది చౌకధాన్యం డీలర్లు ఉన్నారు. గోరంట్ల మండలంలో 47 మంది డీలర్లు ఉండగా- చిలమత్తూరు మండలంలో 44మంది డీలర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా, గతంలో వైకాపా ప్రభుత్వ హయాంలో చౌకధాన్యం దుకాణాలు నిర్వహించిన డీలర్లు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రావడంతో స్వచ్ఛందంగా తమ డీలర్షిప్పు వదులుకుంటున్నారు. అయితే కొందరు డీలర్లు మినహా.. ఒక్కొక్కరు కనీసంగా 10క్వింటాళ్ల నుంచి 45 క్వింటాళ్ల బియ్యం మిగులు ఉన్నట్లు అధికారికంగా గణాంకాలు చెబుతున్నాయి. గతంలో ఉన్న డీలర్లందరూ మిగులు బియ్యం గోదాముకు అప్పగించాల్సి ఉంది. అయితే ఏడీలరు మిగులు బియ్యం ఇచ్చే పరిస్థితి కానరావడంతో లేదు. దీంతో నూతనంగా డీలర్లుగా బాధ్యతలు తీసుకుంటున్న వారందరి పరిస్థితి అయోమయంగా ఉంది. ఏమి మాట్లడకుండా బాధ్యతలు తీసుకుంటే మిగులు బియ్యంకు సంబంధించి బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. 2019లో తాము అప్పట్లో డీలర్గా బాధ్యతలు తీసుకునే సందర్భంలో అప్పటి టిడిపి డీలర్లు ఇలా మాకు మిగులు (బఫర్)బియ్యం కింద రికార్డు ఉన్నాయని, ఇపుడు మీరు తీసుకోండని కొంత మంది పాత డీలర్లు వాదన. ఇదిలా ఉండగా.. కొన్ని



సందర్భాల్లో నెట్ వర్క్ సమస్యతో ఈ. పాస్ యంత్రం ఉన్నటుండి సాకేంతిక సమస్యత తలెత్తి ఆగిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యం సాంకేతిక సమస్య తలెత్తి ఈ పాస్ మిషన్ సాక్ అధికంగా నమోదైనట్లు కనిపిస్తుంది. ఈ సమస్యను గతంలో డీలర్లు పాక్ పాయింట్ అధికారి వద్దకు తీసుకెళ్లారు. దీన్ని సరి చేయడంలో స్టాక్ పాయింట్ అధికారి అలసత్వం వల్ల ఇపుడు మిగులు బియ్యంగా కనిపిస్తోందని కొంతమంది డీలర్లు చెబుతున్నారు. అసలు విషయం ఏమంటే మిగులు లేకున్నా అధికంగా మిగులు బియ్యం ఉన్నట్లు ఈ పాస్ మిషన్లో నమోదు కావడంతోనే సందట్లో సడేమియాగా.. మిగులు బియ్యంను అధికారులే అమ్ముకున్నట్లు డీలర్లు ఆరోపిస్తున్నారు. ఇదే సాకుతో అధికారుల మాత్రం మిగులు బియ్యం(బఫర్)గా చూపిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా వందల క్వింటాళ్ల మిగులు బియ్యం ఎలా రికవరీ చేస్తారో తేలాల్సి ఉంది.

### తహాశీల్దార్ అక్బుల్ బాషావివరణ

డీలర్ల వారిగా గణాంకాలు పరిశీలిస్తున్నామని, మిగులు బియ్యం తేలితే వారి నుంచి రికవరీ చేస్తామని తహాశీల్దార్ చెప్పారు.

## డ్రైనేజిల్లో పూడికతీత పనులు సక్రమంగా నిర్వహించాలి

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్: నగరంలో డ్రైనేజి కాలువ పూడికతీత పనులు సక్రమంగా నిర్వహించాలని నగర పాలక సంస్థ ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ పీవీవి ఎస్ మూర్తి అధికారులకు సూచించారు. గురువారం మునిసిపల్ ఆఫీస్ నందు ఇంజినీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ అన్నా క్యాంటెన్ల ఏర్పాటు పాటించాల్సిన ప్రమాణాలను తెలిపారు. కాలవుల్లో పూడికతీత విధిగా పూర్తి స్థాయిలో తీయాలని వాటి నిర్వహణ ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. నగరం లోని ఆర్వో ప్లాంట్లు పై నీటి నాణ్యత ప్రమాణాలు ఆరా తీసారు. ఈ ఆఫీస్ వినియోగం పై ఆదేశాలు ఇచ్చారు, ప్లాంటేషన్ మరియు మొక్కల రక్షణపై ఆదేశాలు ఇచ్చారు,. వినాయక చవతికి మట్టి విగ్రహాల ఏర్పాటు, వాటిపై ప్రచారం మరియు నిమజ్జనానికి సం బందించి పాటించాల్సిన విధి విధానాలు సంబధిత అంశాలపై ఆదేశించారు . సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయాన్ని పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డును కూడా తనిఖీ చేయడం జరిగింది. మండల ప్రజలకు తహశీల్దార్ అందుబాటులో ఉండి ప్రజల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. అనంతరం అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించారు.



# భూమి ఇతరుల పేరిట నమోదు.. రైతుల ఆందోళన

**-పాఠశాల స్థలం వ్యక్తి పేరిట నమోదు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి తాము సాగు చేసుకుంటున్న భూములు చెందిన ఈశ్వరరెడ్డి పేరిట వన్బిలో ఎలా నమోదు చేస్తారంటూ గుంటిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు గురువారం తహశీల్దార్ అక్బుల్ బాషాను తీవ్ర స్థాయిలో నిలదీశారు. అనంతరం తహశీల్దార్ గది వెలుపల బైఠాయించి ఆందోళన చేశారు. సంబంధం లేని వ్యక్తి పేరు వెంటనే తొలగించాలని పట్టుబట్టారు. పాఠశాలకు చెందిన 1.16ఎకరాల స్థలం సైతం ఈశ్వరరెడ్డి పేరిట ఒన్బిలో ఎలా నమోదు చేస్తారని దుయ్యబట్టారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. మండలంలోని వానవోలు రెవిన్యూ గ్రామ పరిధిలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన 10మంది రైతులకు సంబంధించి సర్వే నెంబర్లు 112, 114, 170, 227, 539తో పాటు 15సర్వే నెంబర్లలో 11.5ఎకరాల భూమి ఉంది. ఈ భూమి ఏళ్లతరబడి గుంటిపలికి ఆదినారాయణరెడ్డి, బయపరెడ్డి, రామిరెడ్డి, వేణుగోపాల్తో పాటు 10మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. డైక్లాట్లో తమ పూర్వికుల పేరుందని, ఇవి తమ భూములే అంటూ ఈశ్వరరెడ్డి మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రికార్డుల మేరకు మూడు రోజుల కింద ఈశ్వరరెడ్డి పేరిట ఒన్బిలో నమోదు చేశారు. పాఠశాల భవనంతో పాటు స్థలాన్ని సైతం ఈశ్వర్ రెడ్డి పేరిట ఎలా ఒన్బిలో నమోదు చేస్తారంటూ అగ్రహించారు. మ్యుటేషన్కు సమర్పించిన రికార్డుల మేరకు వి.ఆర్.ఒ, ఆర్.ఐల విచారణ అనంతరం ఒబ్బిలో నమోదు చేశామని, దీనిపై ఆర్డీఓకు నివేదించి అపరిష్కృత భూమిగా రికార్డుల్లో ఉంచడానికి తగిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ అక్బుల్ బాషా హామి ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

**అపరిష్కృత భూములుగా నమోదు చేస్తాం**

**- తహశీల్దార్ అక్బుల్ బాషా** : ఘటనపై తహశీల్దార్ ను వివరణ కోరగా ఈశ్వర్రెడ్డి మ్యుటేషన్కు దరఖాస్తు చేసుకున్నాడని, విఆర్ఒ, ఆర్ఐలు సమర్పించిన రికార్డుల మేరకు ఒబ్బిలో నమోదు చేశామని తహశీల్దార్ అక్బుల్ బాషా వెల్లడించారు. అయితే ఈశ్వర్రెడ్డి పేరిట నమోదు చేసిన భూములు తమవని గుంటిపల్లి గ్రామానికి చెందిన రైతులు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. దీంతో అపరిష్కృత భూమిగా రికార్డుల్లో నమోదు చేయడానికి ఆర్డిఒకు నివేదిస్తామని తహశీల్దార్ స్పష్టం చేశారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**-టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో కుంటల మరమ్మతులు కుంట పూడికతీత...**



**రామగిరి మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అనే బాటలో టింబక్టు కలెక్టివ్ సంస్థ గత 34 సంవత్సరాల నుంచి పర్యావరణాన్ని రక్షించడంలో తమ వంతు పాత్రను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని పోలేపల్లి గ్రామంలోని చంద్రాయుడు కుంట మరమ్మత్తులు పూడికతీత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రతి ఏటా మహిళలు రైతులు వికలాంగులు పిల్లల వ్యవసాయ కూలీలు కళాకారులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. పర్యావరణంలో భాగంగా ఉమ్మడి భూముల సంరక్షణ చేపడుతున్నది, అదేవిధంగా గ్రామ ఉమ్మడి వనరు అయినటువంటి నీటి వనరుల మరమ్మత్తులు మరియు పూడికతీత కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమం రుద్దం రామగిరి, చిన్న కొత్తపల్లి మండలాలలోని 12 పంచాయతీలలో 16 గ్రామాల్లో రాయలసీమ వాటర్ ప్రాజెక్టు కార్య క్రమం ద్వారా నిర్వహించడం జరుగుతోంది. రామగిరి మండలంలో పోలేపల్లి రామగిరి శేషంపల్లి దుబ్బార్లపల్లి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా టింబక్టు కలెక్టివ్ సంస్థ నుండి రాయలసీమ వాటర్ ప్రాజెక్టు మేనేజర్ పేరూరి శ్రీకాంత్ రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె రవి సేంద్రీయ వ్యవసాయ కోఆర్డినేటర్ సన్నప్పయ్య కార్యకర్తలు నారాయణస్వామి సజ్జప్ప ముత్యాలయ్య కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ పోలేపల్లి జన చైతన్య సమక్ష లీడర్లు మరియు సభ్యులు డైరెక్టర్లు కిష్టప్ప అంజినమ్మ గ్రామ పెద్దలు చిన్న రాయుడు నారాయణరావు రైతులు గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పశువుల అక్రమ రవాణా..

**-వాహనాలను అడ్డుకున్న బిజెపి, జనసేన నాయకులు**

**-27పశువులు స్వాధీనం, రెండు వాహనాలు సీజ్, కేసు నమోదు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పశువుల సంత నుండి అక్రమంగా ఐచర్ వాహ నాలలో తమిళ నాడు ప్రాంతానికి పశువులను తరలిస్తుండగా గురువారం ఉదయం బిజెపి, జనసేన నాయకులు అడ్డుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. సీఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల పోలీస్ స్టేషన్ పరిధి లోని రెడ్డి చెరువు కట్ట వద్ద గురువారం ఉదయం 27పశువులను 2 ఐచర్ వాహనాలలో తరలిస్తుండగా అడ్డుకున్నారు. గోరంట్ల పట్టణం లోని ప్రభుత్వ మార్కెట్ యార్డ్ నుంచి అక్రమంగా ప్రత్యేక వాహనాల్లో అక్రమ రవాణా దారులు గోరంట్ల నుంచి తమిళనాడు వైపు తరలిస్తుండగా స్థానిక బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వెంకటాచలం, బోయ లక్ష్మీ నారాయణ, లక్మి నరుసు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్‌లతో పాటు పలువురు యువకులు పశువుల రవాణాను అడ్డుకున్నారు. వాహనాలను అడ్డుకున్న నేతలు నేరుగా 100కు కాల్ చేయడంతో స్థానిక పోలీస్ లు అక్కడికి చేరుకొని 4వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే 2బొలెరో వాహనాలలో రైతులు వ్యవసాయానికి తరలిస్తుండగా వారిని వదిలిపెట్టారు. తమిళనాడుకు తరలిస్తున్న రెండు ఐచర్ వాహ నాలను సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# నాగిరెడ్డిపల్లిలో జలధికి వెళ్ళిన పీర్లు..

**కూడేరు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామం నందు పీర్ల పండుగను అంగరంగ వైభవంగాగ్రామ ప్రజలు జరుపుకున్నారు. బుధవారం పానకాలు, భక్తులు తరలి వెళ్లి పీర్లు స్వాములైన వన్నూరు స్వామి,కుళ్లాయి స్వామి, కోరుమామిడి దేవుడు, పలు స్వాములను గ్రామ పురవీధుల గుండా మేళ తాళాలతో డప్పుల వాయిద్యాలతో ఊరేగింపు చేసి భక్తులు స్వాములవారికి తమ మ్రొక్కులు సమర్పించారు. భక్తుడు వెంకట రాముడు అనే రైతు వన్నూరు స్వామికి అర్ధ కేజీ వెండి దాదాపు రూ. 56 వేలు విలువచేసే వెండి గొడుగును తయారు చేయించి పీర్ల స్వామికి సమర్పించుకున్నారు. గురువారం సాయంత్రం అగ్నిగుండం లోకి ప్రవేశించి జలదికి తరలించారు, సిఐ శివ రాముడు తమ సిబ్బందితో పర్యవేక్షించారు. కార్యక్రమంలో కుల మతాలకతీతంగా గ్రామ ప్రజలు కలిసికట్టుగా మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు.



# ధర్మవరంలోనే లేబర్ ఆఫీసు ఏర్పాటు చేయాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలోనే లేబర్ ఆఫీసు ఏర్పాటుచేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్ అయూబాఖాన్లు ప్రభుత్వానికి విజ్ఞపి చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు... ధర్మవరం ప్రాంతంలో ఆసంఘటిత కార్మికులు దాదాపు 20వేల మందికి పైగా ఉన్నారని, వారికి సంబందించిన లేబర్ కార్డులను ఏర్పాటు చేసుకోవడం కోసం కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలోధర్మవరంలో ఉన్న లేబర్ ఆఫీసు, లేబర్ కోర్టు ఉండేదని దాని ద్వారా స్థానికంగా వేలాది మంది కార్మికులు వారి సమస్యల కోసం లేబర్ ఆపీసు వెళ్లేవారని, కానీ సత్యసాయిజిల్లాగా ఏర్పాటైన తరువాత ధర్మవరంలో ఉన్న లేబర్ ఆఫీసును కొత్తచెరువుకు తరలించారన్నారు. కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు కార్మిక కోట్లుగా కుదించి కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రఫీ పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు ధర్మపురి కొండన్న

**-హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**



**రామగిరి మేజర్ న్యూస్:** ముత్యాలమ్మ ఆలయ ట్రస్టు ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును కల్పించిన మహనీయుడు ధర్మపురి కొండన్న అని హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య పేర్కొన్నారు. గురువారం ధర్మపురి కొండన్న నాలుగవ వర్ధంతి సందర్భంగా రామగిరి మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆయన ఘాటుకు పూలమాలవేసి నివాళు లర్పించారు. హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య మాట్లాడుతూ అప్పట్లో ముత్యాలమ్మ ఆలయ ట్రస్టు ద్వారా ఎన్నో సంవత్సరాలు ఎంతోమంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి ధర్మపురి కొండన్న అని ఆయన తెలియజేశారు. అలాగే ఆయన చేసిన ఎన్నో సేవలను కొనియాడారు.

# కూలిన సామాజిక తనిఖీ సమావేశం షామియానా... తప్పిన ప్రమాదం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఉపాధిహామి పనుల సామాజిక తనిఖీకి సంబంధించి గురువారం జరుగుతున్న బహిరంగ(ఓఎన్ ఫోరం)చర్చా వేదిక షామియానా ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. దీంతో కొద్దిసేపు అధికారులు, సిబ్బంది, సామాజిక తనిఖీ సిబ్బంది కూలిపోయిన షామియానా కింద ఉండిపోయి ఆందోళనకు గురయ్యారు. అయితే ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అయితే కొందరికి షామియానా కట్లు మీద పడటంతో మూగ దెబ్బలు తగిలాయి. కొద్దిసేపటికి షామియానా తొలగించారు. అనంతరం కట్లను భూమిలోకి బాగా నాటి బహిరంగ చర్చ కొనసాగించారు. షామియానకు నాటే కట్లు పటిష్టంగా నాటకపోవడంతో ఇలా జరిగింది. ఇదంతా నిర్వాహకులు పరిశీలించాల్సి ఉండగా, ఇవేమి పట్టకపోవడంతో ఇలా జరిగింది. షామియానా కట్లకు ఉండే రాడ్లు పై నుంచి తలలో గుచ్చుకుని ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేది.

**పూడిక తీత పనుల్లో రూ.46 వేలు రికవరీ :**

2023-2024వ సంవత్సరానికిగాను మండలా వ్యాప్తంగా జరిగిన ఉపాధిహామి పనులకు సంబంధించి జరిగిన సామాజిక తనిఖీల్లో వానవోలు, గౌనివారిపల్లి పంచాయతీ పరిధిలో జరిగిన పూడిక తీత పనుల్లో మస్టర్లలో సంతకాలు లేకుండా, మస్టర్లలో సంతకాలు ఉన్నా వారి బంధవుల పేర్లు నమోదు చేయడం గుర్తించి రూ.46,564లు రికవరీకి సామాజిక బృందం సిఫారసు చేశారు. మండల వ్యాప్తంగా ఏడాదికిగాను 1916పనులకుగాను వేతనాల రూపంలో రూ.6కోట్ల ఒక లక్ష 58వేల 317లు, మెటీరియల్ రూ.3కోట్ల, 15లక్షల, 35వేల, 507లు అందజేసినట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో ఉపాధిహామి కింద మొత్తం రూ.9కోట్ల, 16లక్షల,93వేలు, 824లు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఎం. ఉపాధిహామి పథకం సంచాలకులు విజయేంద్ర ప్రసాద్, హిందూపురం క్లస్టర్ సహాయక సంచాలకులు శివానంద నాయక్, మండల అభివృద్ధి అధికారి ఎం.జి ప్రవీణ్ ఉమార్, ఎపిఒ వరప్రసాద్, ఎపిఎం నారాయణతో పాటు ఉపాధిహామి సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరపు కొండన్నకు ఘనంగా నివాళులు

## – వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



రామగిరి మేజర్ న్యూస్: మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తండ్రి ధర్మవరపు కొండన్న 4వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. రామగిరి మండలం వెంకటాపురంలో కొండన్న ఘాట్ వద్ద పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిటాల సునీతతో పాటు ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిటాల, ధర్మవరపు, పరిటాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా కొండన్న ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ మురళి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కదిరి రైల్వే అభివృద్ధి కమిటీ సమావేశం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రైల్వే స్టేషన్ మాస్టర్ కృష్ణమూర్తి అధ్యక్షతన గురువారం రైల్వే కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కదిరి రైల్వే కమిటీ చైర్మన్ డివిల్ ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా స్టేషన్ సంబంధించి రైలు ఒక నిమిషం పాటు మాత్రమే నిలుపుతు న్నారు.అయితే వేలాదిమంది రైలు ప్రయాణికులు సౌకర్యం కొరకు ఒక నిమిషం నుండి ఐదు నిమిషాల వరకు నిలపాలన్నారు.అలాగే ప్రయాణికులు వెయిటింగ్ హాల్ నందు కూర్చోవడానికి సౌకర్యము కల్పిం చాలని, వికలాంగులకు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని ,తాగునీరు, టాయిలెట్స్ క్లీన్ గా ఉంచాలని ఈ రైల్వే కమిటీ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కమిటీ సభ్యులు మేకల నాగార్జున, , రియాజ్, మహమ్మద్, తిమ్మరాజు, శ్రీనివాసులు తదిత రులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా దీవెన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహిళలకు అండగా దీవెన సర్వీస్ డెవలప్మెంట్ సంస్థ ఎల్లప్పుడూ ఉంటుందని సంస్థ అధ్యక్షులు కె సునీత పేర్కొన్నారు. అనంతసాగర్ కాలనీ. లోని కార్యాలయంలో దీవెన సర్వీస్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పలు కార్యక్రమాలను ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీవెన సేవ డెవలప్మెంట్ సొసైటీ మహిళలకు చేతయు ను ఇవ్వడానికి ఏర్పాటు చేసిన సంస్థ. అనాథ వృద్ధులకు అనాథ పిల్లలకు ఆసరాగా ఉంటుందన్నారు. మహిళలు ఎదుర్కొండా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. మహిళలు తమ స్వసక్తి తో ఎదగడం కోసం టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, బ్యూటిషన్, కంప్యూటర్ పై శిక్షణలు ఇస్తామన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు అందని వారికి అందేలా ప్రయత్నాలు చేస్తామన్నారు. అనంతరం దాదాపు 50 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు కే సునీత, ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్, కార్యదర్శి రజిత, కోశాధికారి వెంకట్ నారాయణ,, కార్యవర్గ సభ్యులు లక్ష్మీదేవి అంజనమ్మ, సరళ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: నగర పరిధిలోని హెచ్ ఎల్ సి కెనాల్ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి గురువారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని విషయాన్ని రైల్వే పోలీసులకు స్థానికులు సమాచారాన్ని అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి యొక్క వివరాలను స్థానికంగా ఉన్న కాలనీలో అడిగి తెలుసుకున్నారు. అతనికి సంబంధించి ఎలాంటి సమాచారం రాకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు వారు నిర్ధారించారు. మృతుడు బ్లూ షర్ట్ వేసుకుని ఎర్రటి నిక్కర్ తో, చేతికి ఓం అనే టాటూ ఉన్నట్లు వారు గుర్తించారు. ఇతనికి సంబంధించిన వివరాలు తెలిస్తే రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా కార్గిల్ విజయోత్సవ దినోత్సవం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ పట్టణ ప్రధాన రహదారిలో వివిధ పార్టీల నాయ కులు, ప్రజా ప్రతిని ధులు, స్థానిక ప్రజల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా కార్గిల్ విజయోత్సవ దినోత్సవాన్ని నిర్వ హించారు. కొవ్వొత్తులు పట్టుకొని దేశభక్తి నినాదాలు, జయ జయ నినాదాలతో అమరవీరుల త్యాగా లను కీర్తించారు. 25 సంవత్సరాల క్రితం పాకు ముష్కరులు దొంగ చాటుగా భారత రక్షణలో కీలకమైన, తల మాణికమైన కార్గి ల్ ప్రాంతాన్ని దురాక్రమించుకున్నారని, దీనిని గమనించిన స్థానికులు అందించిన సమాచారం మేరకు భారత సైనికులు పరిశీ లనకు వెళ్లగా వారిని బంధించి హింసించి హతమార్చడం జరిగిందన్నారు. పాక్ ముష్కరుల అరాచ కాన్ని ఆగడాలను అరికట్టి, భారత భూభాగ పరిరక్షణ కోసం దేశ త్రివిధ దళాలు ముప్పిట దాడి చేయడం జరిగింద న్నారు. ఈ దాడిలో వందలాదిమంది ముష్కరులు హతము కాగా, సుమారు 500 మంది వరకు భారత వీర సైనికులు వీరమ రణం పొందడం జరిగిందన్నారు. సుమారు రెండు నెలల పాటు యుద్ధం జరిగిందన్నారు. జూలై చివరి నాటికి కార్గిల్ ప్రాంతాన్ని భారత సైనికులు స్వాధీనం చేసుకొని భారత జాతీయ జెండాను ఆ ప్రాంతంలో ఎగరవే యడం జరిగిందని తెలిపారు. సుమారు 20 వేల అడుగుల ఎత్తున గల కార్గిల్ ప్రాంతాన్ని పాక్ ముష్కరులు స్వాధీనం చేసుకోగా రెండు నెలల పాటు భారత త్రివిధ దళాలు పోరాడి విజయాన్ని సొంతం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయానికి చిహ్నం గాను, వీర సైనికుల ప్రాణ త్యాగాలకు గుర్తింపు గాను ప్రతిఏటా 26న కార్గిల్ విజయోత్సవ దివస్నం దేశవ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్య క్షులు సోమల ప్రకాష్, టిడిపి మండల అధ్యక్షులు మనోహర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు సూర్య నారాయణ, రంగనా యకులు, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీల బాలికల హాస్టల్‌ను ప్రారంభించాలి



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గతంలో ఎస్సీ బాలికల హాస్టల్ ఉండేది ప్రస్తుతం అది మూసి వేయబడింది.

చిలమత్తూరు మండల కేంద్రంలో ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీల బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని గురువారం తహశీల్దారు భాగ్యలతకు తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వెంకటేశ్ మాట్లాడుతూ గతంలో ఎస్సీ బాలికల వసతి గృహం ఉండేది అప్పుడు సుమారు 100మంది హాస్టల్ లో చదువుకునే వారు తరువాత విధ్యార్థినుల సంఖ్య తగ్గిపోవడంతో పూర్తీగా హాస్టల్ ను మూసివేశారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీల విధ్యార్థినీలు సుమారు వంద మందికి పైగా దూర ప్రాంతాల నుండి చిలమత్తూరు శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వస్తారు. కావున మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

## విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని గాజుబండ సమీపంలో గల మోడల్ స్కూల్ నందు విద్యార్థినులకు సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, విద్యార్థినులపై జరుగుతున్న వేధింపులు గురించి, ర్యాగింగ్, బాల్య వివాహాల, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమై నది. ఈ సదస్సుకు నల్లమాడ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ , అమడు గూరు పోలీస్ సిబ్బంది, మోడల్ స్కూల్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సిఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని కొత్త వ్యక్తులను నమ్మవద్దన్నారు. ప్రతి విద్యార్థి ని సమస్యల పట్ల అవగాహన కల్పించు కోవాలని అవసరం ఉందన్నారు. పోలీసులు మీకు నిత్యం అందుబాటులో ఉంటారని ఏవైనా సమస్యలుంటే వారికి ఫిర్యాదు చేయవచ్చున్నారు.

## రాయితీపై కందులు, పెసలు, ఉలవలు, మొక్కజొన్న అందజేత

**రొళ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో శ్రీ వేంకటేశ్వర రైతు స్వయం సహాయక సంఘము ద్వారా ఎరువులు, కందులు, పెసలు, ఉలువలు, మొక్కజొన్న రాయితీపై అందుబాటులో దొరుకుతాయని అధ్యక్షులు కో ఆర్డినేటర్ నాగరాజు తెలిపారు. మరింత సమాచారం కొరకు సెల్ నెంబర్ 9573940688, 8919998177కు సంప్రదించాలన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో ఏపీకి నిధుల కేటాయింపు హర్షనీయం..



శింగనమల,మేజర్ న్యూస్ : కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్ లో రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాసూల చంద్రమోహన్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో రాజధాని అమరావతి పునర్ నిర్మాణం కోసం ఎన్డీఏ ప్రభుత్వం 15వేల కోట్లు కేటాయించడం హర్షనీయమని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని తెలిపారు.

# జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలి : యుటిఎఫ్



కదిరి, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జీవోను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నందు జిల్లా కలెక్టరేట్లోని ఇంచార్జ్ ఏవో వసుంధర దేవికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జయ చంద్రారెడ్డి, సుధాకర్ వింత పత్రం సమర్పించారు. ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని పెరిగిన పని భారంతో పాటు సమస్యల పరిష్కారం కాక అసంతృప్తిలో ఉన్నట్లు తెలిపారు. ప్రైమరీ ఫ్రీ ప్రైమరీ తో పాటు ఒకటి నుండి 5వ తరగతుల వరకు ఒకే పాఠశాలగా నడపాలి, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానం అమలు చేయాలి, హై స్కూల్ నందు రెండు మీడియంలో కొనసాగించాలి, ఉపాధ్యాయులను బోధ నేతల పనులు నుండి మినహాయించాలి, హై స్కూల్ నందు నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలి, కిలోమీటర్ పైబడి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి, మున్సిపల్ టీచర్ల పీఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీసులు వెంటనే విడుదల చేయాలి పీజీటీలకు జూనియర్ లెక్చరర్ హోదా కల్పించాలి, ఎయిడెడ్ పాఠశాలల ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలి, ప్లస్ టు పాఠశాలలో పిజిటి పోస్టులను ప్రమోషన్ ఇవ్వాలతో మరికొన్ని డిమాండ్లను ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వింత పత్రం అందజేసిన వారిలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, సహాధ్యక్షులు బాబు, సీతామహాలక్ష్మి, కోశాధికారి శ్రీనివాసులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారుతి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి శివశంకర్ హరి కృష్ణ రమీజాబీ లక్ష్మీనారాయణ నరేష్ సుబ్బారెడ్డి తోపాటు ఆడిట్ కమిటీ కన్వీనర్ మహంతేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే బీసీల అభ్యున్నతి : మంత్రి సవితమ్మ



పెనుకొండ, మేజర్ న్యూస్ : తమ పార్టీ బీసీల పార్టీ అని, వెనుకబడిన తరగతులను అన్ని రంగాల్లోనూ అభివృద్దే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవితమ్మ స్పష్టం చేశారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆమెను బీజేపీ యువ మోర్చా నాయకులు గురువారం కలిసి, పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, బీసీల ఆశీర్వాదం తోనే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. బీసీలకు రాజ్యాధికారం కల్పిస్తూ, వారిని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లేలా తమ పార్టీ ఆది నుంచి కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు గారు బీసీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. ఒకవైపు బీసీలను రాజ్యాధికారంలో భాగం చేస్తూనే, మరోవైపు ఆదరణ. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు వంటి పథకాలతో చేయూతనందిస్తూ వస్తున్నా రన్నారు. గడిచిన 5ఏళ్లలో జగన్ రెడ్డి బీసీలను ఓటర్లగా పరిగణిస్తూ, బీసీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఆదరణ పథకాన్ని నిలిపేసి, బీసీల కడుపుకొట్టారని మండిపడ్డారు. జగన్ రెడ్డి అరాచకాలను టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కూటమిగా ఎదుర్కొని విజయం సాధిం చారన్నారు. కూటమి గెలుపులో మూడు పార్టీలు భేషజాలకు పోకుండా ఐక్యంగా ముందుకు సాగా రంటూ బీజేపీ యువ మోర్చా నేతలను అభినం దించారు. ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆర్.గోపి శ్రీనివాస్...పలు సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్రకుమార్, లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ చంద్రశేఖర్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు చిన్ని చిట్టిబాబు, సభ్యులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం

- శాంతిభద్రతల పరిరక్షణకోసం త్వరలోనే జిల్లా పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశాలు
- కదిరి డీఎస్పీ శ్రీలతకు అభినందనలు - జిల్లా ఎస్పీ వి. రత్న - కదిరి పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ



**కదిరి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠనంగా వ్యవహరిస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న హెచ్చరించారు. గురువారం కదిరి పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేపట్టారు. ఎస్పీ రాక సందర్భంగా కదిరి డీఎస్పీ శ్రీలత, పట్టణ సీఐ పులయ్య, ఎస్ఐలు గౌరవ వందనం చేయడంతో పాటు పుష్పగుచ్చాలు అందజేశారు. ఆపై పట్టణ పోలీస్ స్టేషన్‌లోని గదులతో పాటు లాకప్, కంట్రోల్ రూంలను ఎస్పీ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఆపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎస్పీ వి. రత్న మాట్లాడుతూతాన ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం పోలీస్ స్టేషన్లను సందర్శించి, గురువారం కదిరి పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శించడం జరిగిం దన్నారు. జిల్లాలోని పోలీస్ సిబ్బందిని పోలీస్ స్టేషన్‌కు నియమించడం జరుగుతుందని, క్రైమ్ రేట్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మరింతగా దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. అలాగే బైక్ రైడింగ్, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి హెచ్చరించారు. రానున్న రోజులలో సిబ్బందితో సమీక్షలు, సమావేశాలు నిర్వహించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగానే కదిరి డీఎస్పీ శ్రీలత సేవలను ఎస్పీ వి.రత్న అభినందించారు. కదిరి పోలీస్ డివిజన్‌లో డీఎస్పీ శ్రీలత శాంతి భద్రతల పరిరక్షణకు చేస్తున్న కృషి సంతృప్తినిచ్చినట్లు పేర్కొన్నారు. అనంతం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులను ఎస్పీ పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్పీతో పాటు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర రూరల్, అమరాపురం, అగళి,
గుడిబండ


## మహిళా యోగా గురువులకు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి రోజు సాయంత్రం 5 గంటలకు కొవ్వునగర్ విద్యారణ్య హై స్కూల్లో మహిళలకు మాత్రమే యోగ తరగతులు ఉచితముగా నిర్వహించడం జరుగుతుందని కేంద్రం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నిత్యము ఉచిత యోగ బోధిస్తున్న యోగ గురువు టి.జమీలా ని గురుపూర్ణమి పురస్కరించుకొని యోగ సాధకుల గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో యోగ కేంద్ర అధ్యక్షులు ఎం రాజశేఖర రెడ్డి, మారుతి ప్రసాద్, దివాకర్, తారక రామయ్య పాల్గొన్నారు. ఉచిత యోగ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని యోగ కేంద్ర సాధకులు శారద, శ్రీదేవి,లత , ధనలక్ష్మి, రమలు కోరారు.

# ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలను పెంచాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం మేజర్ న్యూస్: జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు పరిసర ప్రాంతాలలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలో శ్రీమతి ప్రమీలమ్మ, వారి కుమారుడు అనిల్ వారిచే నిర్వహిస్తున్న ఏజిఎస్ ఫౌండేషన్ వారిచే నోట్ పుస్తకాలు, పెన్ను, పెన్సిల్స్, క్రికెట్ కిట్లు, షటిల్ బ్యాట్స్, పిచ్చుక గూళ్ళు, తదితర వస్తువులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ప్రభుత్వం తరపున అధికారులు వచ్చి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. డిస్కవరీ అనంతపురం పేరుతో చేస్తున్న సేవలు, చేపట్టే కార్యక్రమాలు ప్రభుత్వం తరపున వారికి సహాయ, సహకారం అందజేయడం ఉంటుందన్నారు. అలాంటి మంచి హృదయం కలిగిన వారికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక పని ప్రభుత్వమే చేపట్టాలని ఎదురు చూడడమే కాదు..ఇలాంటి మంచి ఆలోచనలు ప్రజలలోనే రావాలని, దానిని ప్రతిరోజు పాటించాలన్నారు. అంతేకాకుండా మన ఇంటి చెత్తని ఎక్కడ వేయాలి పరిశుభ్రతను పాటించే విధంగా చూడాలి, కొన్ని సందర్భాలలో నేను అనంతపూర్ టౌన్ లో వెళ్లడం జరుగుతుం టుంది.. కొంతమంది వాహన చోదకులు అనవస రంగా హారన్ వేయడం దానివల్ల చాలామందికి ఇబ్బంది అవుతుందని, కావున కాబోయే బావి భారత పౌరులు వీటిపై అవగాహనతో క్రమశిక్షణ తో పాటించి కుటుంబంలో వారికి తెలియజేసి మంచి సమాజాన్ని అందించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, హార్టికల్చర్ అధికారులకి నగరంలో శానిటేషన్, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తద్వారా ఉదయం, సాయంత్రం సమయంలో పాదచారులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించిన వారు అవుతామని తెలియ జేశారు. అలాగే పట్టణ శివార్లలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లేదారిలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అలాగే డిస్కవర్ అనంతపూర్ లో భాగమైన గ్రీన్ ఆర్మీ వారి సారథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమం పాల్గొని, అనంతపురంలోని ప్రజలకు ప్రతి ఒక్కరూ మీ ఇంటి ముందు పరిసర ప్రాంతాలలో చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ప్రసన్న లక్ష్మి, ఏజీఎస్ ఫౌండేషన్ వారు ప్రమీలమ్మ, వారి కుమారుడు అనిల్, ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలి

### – తహాశీల్దార్‌కు వీఆర్ఏల వినతి

నల్లమాడ, మేజర్ న్యూస్ : అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని గురువారం తాసిల్దార్ నాగభూ షణంకు మండల వీఆర్ఏల సంఘం నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లిలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు అగ్నికి ఆహుతి కావడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచు కుని ప్రభుత్వం రెవె న్యూ కార్యాలయం వద్ద రాత్రి కాపలాదారుడు తో పాటు వీఆర్ఏలను కూడా రాత్రివేళ పనిచేయాలని సీసీఎల్ఏ నుంచి ఉత్తర్వులు రావడంతో అందుకు కొన్ని జిల్లాల లో వీఆర్ఏలకు పదో న్నతులు కల్పించి రాత్రి కాపలాదారులుగాను తాసిల్దార్ వాహనాలకు డ్రైవర్లు గాను అటెం డర్లు గాను నియ మించడం జరిగింద న్నారు. వారి లాగానే మాకు కూడా అవకాశం కల్పించి పదోన్నతులు అర్హులైన వారికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్య క్రమంలో సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మండల అధ్యక్షులు నరసింహులు, హైదర్ వలి, బాబు, మురళి, నాగప్ప, రామాంజ నేయులు, జిలాన్ భాష, సతీష్ వీఆర్ఏలు ఉన్నారు.

## సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ల పోస్టుల భర్తీలో సామాజిక న్యాయం పాటించాలి...

### – ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.రామచంద్ర...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష అనంతపురం కార్యాలయంలో ఖాళీ ఏర్పడిన సెక్టోరియల్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల భర్తీలో సామాజిక న్యాయం పాటించాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామచంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే ఎక్కువ శాతం కీలక పోస్టులో నియమించబ డుతూ ఇప్పటికీ కొనసాగుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారిని తొలగించి, అధికార పార్టీకి చెందిన ఒక సామాజిక వర్గానికి వారికి పెద్దపీట వేయాలని ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఈ ప్రయత్నాలకు జిల్లా ఉన్నతాధికారి మద్దతు పలుకుతున్నట్లు తమకు తెలుస్తోందన్నారు. కనుక వెంటనే ఈ ప్రయత్నాలను విరమించుకుని సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల భర్తీలో కచ్చితంగా సామాజిక న్యాయం పాటించి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉపాధ్యాయులకు సముచిత అవకాశాలు కల్పించాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడుదాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దళితుల అభివృద్ధి, రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడి సాధించుకుందామని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందా రమేష్ పేర్కొన్నారు. గురువారం కళ్యాణ దుర్గం నియోజకవర్గ వీసీకే పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మందా రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిన దళిత ప్రజలు జీవితాల్లో అభివృద్ధి లేకపోవడం ప్రభుత్వాల వైఫల్యాలే కారణమన్నారు. ఈ క్రమంలో దళితులందరూ చైతన్యవంతులై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం అను నిత్యం కృషి చేయాలని దృఢ సంకల్పంతో వి సి కె పార్టీ జాతీయ అధ్యక్షులు తిరుమవలవన్ (పార్లమెంటు సభ్యులు) అడుగుజాడల్లో నడుచే దిశగా కళ్యాణదుర్గం నియోజకవర్గ కమిటీ ఎందుకు ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు కామక్కపల్లి మారెన్న, నియోజకవర్గ అధ్యక్షులు మోరేపల్లి బొమ్మన్న, సలహాదారులు బండారు రాజప్ప, మండల అధ్యక్షులు కొండాపురం సుధాకర్, కార్యదర్శిలు వన్నూరుస్వామి, రవి, చన్నమల్ల, ప్రదీప్, కొత్తూరు రవి కార్యదర్శులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చన్నామల్ల, రవి తదితరులు పాల్గొన్నారు.



# చలో ఢిల్లీ మహా ధర్నాకు తరలిరండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న కూడా ఎస్సీ వర్గీకరణ మాటే ఎత్తకుండా ఊసే ఎత్తకుండా నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు నాయకత్వంలో ఆగస్టు 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 10 మాదిగల మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. మహాధర్నా కరపత్రాలను గురువారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుత్తి అంజన ప్రసాద్ మాట్లాడుతూ మాదిగల ఓట్లతో గద్దెక్కిన బిజెపి ప్రభుత్వం మాదిగల సంక్షేమాన్ని ఎస్సీ వర్గీకరణశాన్ని కమిటీ పేరుతో నిర్లక్ష్యం వహిస్తుందని, ఎస్సీ వర్గీకరణ వలన మాదిగ, మాదిగ ఉప కులాలుకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక ,రాజకీయ, సామాజిక రంగాలలో అభివృద్ధి సాధ్యమైంది అవుతుందని వారు తెలియజేశారు. ఏపీ.ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశంపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుం దన్నారు. కుల వివక్షతగా, జాతీవివాక్షతగా మేము భావిస్తున్నాం. మీరు మీ నిర్లక్ష్యాన్ని విడకపోతే మిమ్మల్ని మీ పార్టీ జెండాలకు నా మాదిగ వాడలో రానివ్వకుండా తరిమికొడతామని హెచ్చరించారు. ఏపీఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ మాట్లాడుతూ గతంలో ఎస్సీ వర్గీకరణ జరిగితే వేలమంది మాదిగ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి లభించిందని ఎస్సీ వర్గీకరణ కోసం ఆగస్టు 9న జరిగే మాదిగల మహా ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని మాదిగలు, మాదిగ ప్రజలు, మాదిగ మేధావులు, యువకులు, విద్యార్థులు, మహిళలు తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగు రామాంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ అజయ్ బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు బండారు హనుమంతు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల నాగేంద్ర, యువసేన అధ్యక్షులు రాళ్లపల్లి చంద్రశేఖర్, కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు పాలవాయి సుధాకర్, జిల్లా నాయకులు ముప్పులకుంట దను, రాప్తాడు మండల అధ్యక్షులు వెంకటనారాయణ, ఆది నార్పల మండల అధ్యక్షులు రామకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ బాబు, ఓబులేసు,గంగాధర్, ఈశ్వరయ్య,రాయుడు,రామంజి, శివ,రామచంద్ర, ఏర్రిస్వామి,నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కామ్రేడ్ అబ్దుల్ వహాబ్ సంతాప సభ




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం బిటి పక్కిరప్ప భవన్ ఫంక్షన్ హాల్ నందు సిపిఐ పార్టీ కామ్రేడ్ అబ్దుల్ వహాబ్ సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి జాఫర్, సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి కామ్రేడ్ వీరభద్ర స్వామి, సిపిఐ నియోజకవర్గం బి మహేష్, సిపిఎం పార్టీ నాయకులు దాసరి శ్రీనివాసులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిలాన్ భాష, టిడిపి నాయకులు ఖాజా ఫ్రూట్ మస్తాన్, అంజుమన్ కమిటీ నాయకులు వలీభాషా, ఆర్‌డిజి భాషా పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సంతాప సభను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ మాట్లాడుతూ మొట్టమొదటిగా లేథ్ మిషన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించారని, 1982లో పాత గుంతకల్ అమాలి యూనియన్ నిర్మాణంలో ఒక నాయకుడిగా ఉన్నారన్నారు. 1988లో స్లీపర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘము లో కూడా క్రియాశీలక పాత్ర వహించారు. ఎసిఎస్ మిల్లులో కూడా కార్మిక సమస్యలపై నాయకుల వెంట ఉండి పోరాటాలు నడిపాడన్నారు. 1997లో మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సంఘం ఏర్పాటు చేసి అనేక ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర వహించిన నాయకుడని, గుంతకల్ పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేలాది పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో కీలక పాత్ర వహించాడన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు టి సురేష్, ఈశ్వరయ్య, జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ప్రజానాట్య మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోదు, ఏఐవైఎఫ్ నాయకులు నందు, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు కొండయ్య, నరసయ్య, సిపిఎం పట్టణ సహాయ కార్యదర్శి మారుతి, సిఐటియు జిల్లా నాయకులు నరసయ్య, టిడిపి నాయకులు ఆటో కాజా, అహ్మద్ భాషా, ఫజులు, సిపిఐ నాయకులు ఉమర్ భాష, దౌలా, గడ్డం వెంకటేష్, ట్రాన్స్పోర్ట్ హమాలీలు పాత గుంతకల్లు అమలు మిల్లు హమాలీలు పారిశుద్ధ కార్మికులు, అబ్దుల్ అహాబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం సెయింట్ అగిస్టిన్ పాఠశాలలో గురువారం గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా జరిగింది. గ్రాండ్ పేరెంట్స్ ని గౌరవించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆలోచనలు కొనియాడుతూ చంద్రశేఖర్ మా ఇంట్లో మా పిల్లలు మనవాళ్లు మనవరాలు కూడా చదువుతూ మంచి ప్రగతిని సాధించారని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వంటి వారే మన అవ్వ తాతలు అంటూ ఒక చక్కటి నాటకాన్ని ప్రదర్శించారు. అనంతరం చిన్నారులు నాట్య ప్రదర్శన ఇచ్చారు. గత సంవత్సరం పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన నస్రిన్ తాజ్ ను వారి తల్లిదండ్రులను నగదు శాలువా మెమెంటో తో సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుజాత, ఆఫీస్ అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ సంధ్య, తెలుగు మీడియం పాఠశాల ఆర్ సి ఎం కరస్పాండెంట్ సిస్టర్ మేరీ, సిస్టర్ అసంత లను మెమొంటోళ్లు ఇచ్చి గౌరవించారు. అదేవిధంగా పాఠశాలకు విచ్చేసిన వృద్ధ జంటలను మెమెంటోలతో సత్కరించారు.

# ఫ్యాక్టరీకి అనుమతులు ఎలా ఇచ్చారో న్యాయస్థానంలోనే తేల్చుకుంటాం - గ్రామస్తులు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రేకులకుంట గ్రామానికి అతి దగ్గరలోనే స్పిరిట్ ఫ్యాక్టరీ అనుమతులు ఎలా ఇచ్చారో న్యాయస్థానంలోనే తేల్చుకుంటామని గ్రామస్తులు అన్నారు. మండల పరిధిలోని రేకులకుంట గ్రామంలో ఇళ్ల మధ్య ఫ్యాక్టరీలకు సంబంధించిన విద్యుత్ లైన్ ఎలా ఏర్పాటు చేయనిస్తారంటూ డీఎస్పీ వెంకట శివారెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. స్పిరిట్ ఫ్యాక్టరీ కి సంబంధించి అనుమతులు ఉన్నాయని దీనపై న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, అంతేగాని ఫ్యాక్టరీ నిర్మాణ పనులను అడ్డుకో రాదని డిఎస్పి గ్రామస్తులకు తెలిపారు. పంచాయితీ పర్మిషన్ లేకుండానే అప్పటి కలెక్టర్ కోన శశిధర్ అనుమతులు ఇచ్చారని, గ్రామంలో ఉన్న చిన్న సన్నకారు రైతుల పొట్ట కొట్టడానికి ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే విధంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్ విషయంలో సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, ప్రజలకు ఇబ్బంది ప్రమాదకరంగా ఉంటే గ్రామంలో కాకుండా ఊరు బయట ఏర్పాటు చేసుకునేలా ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఆదేశిస్తామన్నారు. ఏది ఏమైనా ఫ్యాక్టరీల నిర్మాణం వల్ల డెవలప్మెంట్ జరుగుతుందని, మన దగ్గర ఉన్న వనరుల్ని ఉపయోగించుకుని ఫ్యాక్టరీల నిర్మాణం చేపడితే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకున్న వాళ్ళు అవుతారని డీఎస్పీ గ్రామస్తులను ఉద్దేశించి అన్నారు. న్యాయస్థాన ఉత్తర్వుల్ని తూచా తప్పకుండా పాటించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రేకులకుంట గ్రామస్తులు సాకే రామకృష్ణ, మాజీ సర్పంచ్ సాకేనారాయణ స్వామి, నాగభూషణ,శీనా, మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ,లక్ష్మి నారాయణ,అక్కులప్ప, మునెప్ప,చిన్నా,నజీర్, చింతలయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐఎస్ఎఫ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యార్థులు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయా ఏవో సురేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంత రాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నవీన్, శైలు, స్రవంతి, సహాయ కార్యదర్శి అజయ్, పట్టణ అధ్యక్షుడు హర్షవర్ధన్ ,ఉపాధ్యక్షుడు సాయి, పవన్, మని, సహాయ కార్యదర్శి శ్రీహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త వ్యక్తులతో పరిచయాలు వద్దు

**- సమస్య వస్తే పోలీసులకు తెలుపండి - విద్యార్థినులకు ఎస్ఐ రమేష్ బాబు**

నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థిని కొత్త వ్యక్తులను నమ్మరా దని, వారి పట్ల ఏ చిన్న అనుమానం వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై రమేష్ బాబు విద్యార్థినిలకు సూచించారు. గురువారం మండలంలోని రామాపురం వద్దనున్న బిఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూలును ఎస్ఐ సందర్శించారు. ఆపై విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సంఘటనలు, మహిళల అక్రమ రవాణా, ర్యాగింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ విషయాల పట్ల ఎస్సై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి నిలు ఏమైనా సమస్య ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమస్య వచ్చినా వెంటనే వచ్చి మిమ్మల్ని ఆపదల నుండి కాపాడుతామని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అత్యవసర చికిత్స విభాగంలో మరిన్ని వసతులు

**- వసతుల కల్పనను పరిశీలించిన అధికారులు - రూపురేఖలను మారుస్తాం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర చికిత్స విభాగంలో పూర్తిస్థాయిలో వసతులను కల్పించేందు కు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. గురువారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర చికిత్స విభాగాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఏపీ ఎంఎస్ ఐడిసిఈ చంద్రశేఖర్ రెడ్డి, డి ఈ శ్రీనివాసులు నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఇటీవల కేటాయించిన నిధులకు సంబంధించి మిగులు నిధులు ఉన్న సందర్భంగా అత్యవసర చికిత్స విభాగంలో అన్ని వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. ఇందులో భాగంగా బెడ్ల సంఖ్య మరింత పెరిగేందుకు తోడ్పాటు అందిస్తామన్నారు. అత్యాధునికమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పెద్ద ఎత్తున చొరవ చూపుతు న్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆక్సిజన్ వెంటిలేటర్ ఇతర వైద్య సేవలను అందుబాటులోకి రోగులకు అందిస్తామన్నారు. గతంలో అందించిన ప్రతిపాదనలకు భాగంగా వీటిని పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను తొలగించి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏర్పాటు చేయాల్సిన వివిధ అంశాలకు సంబంధించి పనులను త్వరలోనే ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని విభాగాల వారు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, అత్యవసర చికిత్స విభాగం వైద్యులు శ్రీనివాసులు, నూరుల్లా ఖాన్, ఏపీ ఎంఎస్ ఐడిసిఏఈ లోకేష్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఆవుల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో శాంతిభద్రతల పరిరక్షణ పక్కాగా చేపట్టండి

- ఏవైనా సమస్యలు తలెత్తినా మొగ్గదశలోనే తుంచేయాలి
- అల్లరి మూకలు, రౌడీల ఆగడాలు తలెత్తకుండా ప్రత్యేక నిఘా వేయాలి
- ఫ్యాక్షన్ గ్రామాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : తాడిపత్రి అర్బన్, తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీస్ స్టేషన్ లను, సబ్ డివిజనల్ కార్యాల యాన్ని మరియు వీరాపురం పోలీసు పికెట్ లను గురువారం జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పోలీసు స్టేషన్ల లోని లాకప్ గదులు, రిసెప్ష న్, కంప్యూటర్ రూమ్, జి.డి మరియు రికా ర్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఇటీవల జరిగిన పోలింగ్, ఆతర్వాత జరిగిన ఘటనలు గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలు/ కాలనీలలోని పరిస్థితులను సమీక్షించారు. ఆయా పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు. సిబ్బంది చేస్తున్న విధులు మరియు వారి సాధకబాధకాలపై ఆరా తీశారు. పోలీసు ప్రతిష్టను పెంచేవిధంగానూ మరియు ప్రజలకు మెరుగైన సేపోలీసు స్టేషన్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నేరాలను అరికట్టేందుకు గస్తి ముమ్మురం చేయాలని... మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సాంకేతికత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. విజబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకో వాలని... వాహనదారులకు, ప్రజలకు అవగా హన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం చేయ కుండా తక్షణమే స్పందించాలని సూచిం చారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్ర వ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.

స్టేషన్ పరిధిలో బీట్లు తిరిగే సమయంలో చెడునడత/హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలన్నారు. వారి కదలికలపై నిఘా పెట్టాలన్నారు. సిబ్బందికి కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ప్రజలకు సీసీ కెమెరాల పై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ...సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాళ్లు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహి స్తున్న విధులు, సిబ్బందికి ఏమన్నా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని తెలిపారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బందితో విధులు చేయించడంతో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం... వీరాపురం గ్రామంలో నిర్వహిస్తున్న పోలీస్ పికెట్ ను తనిఖీ చేశారు. గ్రామంలోని తాజా పరిస్థితు లను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఘటనలు తలెత్తకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని... సమాచారం సేకరించి ఎప్పటికప్పుడు తెలియజేయాల న్నారు. ఆ తర్వాత తాడిపత్రి డీఎస్పీ కార్యాలయం సందర్శించారు. సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో ఉంటున్న తాజా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఫ్యాక్షన్/ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. తరుచు గ్రామాలను సందర్శిం చాలన్నారు. సమస్యాత్మక గ్రామాలలో తలెత్తే చిన్న సమస్యలను సైతం అలసత్వం లేకుండా పరిష్కరించాలన్నారు. రౌడీలు, ట్రబుల్ మాంగర్స్ ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలలో తాడిపత్రి డీఎస్పీ జనార్ధన్ నాయుడు, తాడిపత్రి అర్బన్ మరియు రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లు నాగేంద్ర ప్రసాద్, లక్ష్మికాంతరెడ్డి, ఎస్సై సాగర్ , తదితరులు ఉన్నారు.





## కౌలు రైతుల సాగు హక్కు పత్రాల మంజూరు అవగాహన..

### - మండల వ్యవసాయ అధికారి విజయకుమార్..

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం లోని కూడేరు, ఇప్పేరు గ్రామ రైతు సేవా కేంద్రాల్లో సంబంధిత రైతులకు కౌలు దారుల సాగు హక్కు మంజూరు విధానాలను మండల వ్యవసాయ అధికారి విజయ కుమార్ వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌలుదారీ చట్టం 1956 పంట సాగు హక్కుచట్టం2019 మధ్య తేడాలు మినహాయింపుల పై రైతులకు అవగాహన కల్పిస్తూ సి సి ఆర్ సి కార్డు వల్లా పట్టా భూముల భూయజమానికి,కౌలు రైతుకు ఇద్దరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ ఋణాలు, ఇతరత్రా వ్యవసాయ, అనుబంధ శాఖల పథకాల లబ్ధి జరుగుతుందని తెలియజేశారు. అలాగే దేవాదాయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులు ఈ పథకంలో అర్హులని అయితే సదరు రైతులు ఎండోమెంట్ వారిచే లిఖిత పూర్వక అనుమతి పొంది వుండాలని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏ ఈ ఓ శైలజ, వి ఏ ఏ ఓబులేసు, వి హెచ్ ఏ సాజియా, ఎం పి ఈ ఓ శ్రీలత గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రహదారిపై ట్రాఫిక్‌ను నియంత్రించాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక రహదారికి ఇరు వైపులా, రహదారి పైన వ్యాపారాలు చేస్తున్న వారిని, తోపుడు బండ్లను నియంత్రించి వాహనాలు, పాదాచా రుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య నియంత్రించాలంటూ గురువారం సిఐటియు నాయకులు పట్టణ సీఐ యతీంద్రకు వినతి పత్రం అందజేశారు. జాతీయ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకల తో రద్దీగా ఉన్న పట్టణంలోని జాతీయ రహదారి పైన ఇరువై పులా వ్యాపారాలు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం, వివిధ ధ్వనులతో మైకులు ఏర్పాటు చేసుకోవడం వలన ప్రజలకు, పాదాచారులకు, చుట్టుపక్క ప్రాంతాల వారికి అసౌకర్యంగా ఉందన్నారు. ప్రత్యే కించి వారపు సంత నిర్వహించే శుక్రవారం నాడు కూరగాయలు , వివిధ వస్తువుల అమ్మేవారు తమ దుకాణాలను క్రమ పద్ధతిగా ఏర్పాటు చేయక రహదారికి సమీపాన ఏర్పాటు చేసుకోవడం, కూరగా యలు విక్రయించే ఆటోలలో మైకులు ఏర్పాటు చేసుకొని దగ్గరగా ధ్వనులు రావడం వలన ఇబ్బం దిగా ఉందన్నారు. రహదారి ప్రక్కనే వారు సంత నిర్వహించడం వలన తరచూ ప్రమా దాలు జరుగుతు న్నాయన్నారు. కూరగాయలు, దుకా ణాలను,



కూరగాయ లమ్మే వాహనాలను రహదారికి దూరంగా ఉంచాలని వారు కోరారు. గతంలో సంత ప్రాంతంలో రహదారి ప్రమాదం వలన పలువురు మరణిం చారని తెలిపారు. వారపు సంత నిర్వహించు కోవడానికి సరిపడునంత స్థలం ఉన్న వ్యాపారులు రహదారి ప్రక్కనే ఉంచడం వలన కొనుగోలుదారులు ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు, వాహనదారులు, పాదాచారులు, కూర గాయలు కొనుగోలుకు వచ్చే ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకుంటామని సీఐ హామీ ఇచ్చారు.